# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్: | సంపుటి :13 - సంచిక 166 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | ఆదివారం 27- 10 - 2024 | పేజీలు : 8 | వెల - 2


డీజీపీ కుమార్తె వివాహంలో మంత్రి సవితమ్మ 2లో







## ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై సీఎం సమీక్ష

- నిర్వీర్యమైన వీధిదీపాల నిర్వహణ ప్రాజెక్టును గాడిన పెట్టేందుకు సీఎం నిర్ణయం
- గ్రామ, పట్టణాల్లో వీధి దీపాల నిర్వహణ ప్రాజెక్టును గాడిన పెట్టేందుకు రూ.150 కోట్లు విడుదలకు సీఎం అంగీకారం
- 55 వేల అంగన్వాడీ కేంద్రాల్లో ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టౌల వినియోగానికి నిర్ణయం

వివరాలు 2లో

అమరావతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్





# ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రత్యేక యాప్

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

### అర్హులందరికీ అవకాశం కల్పిస్తాం

సాంకేతికతను వినియోగించుకోవాలి | స్వల్ప మార్పులు సూచించాను | మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్:పల్లె వెలుగు న్యూస్

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్ రూపొందించామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాజకీయ పార్టీలు, ప్రాంతాలు అనే భేదం లేకుండా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని చెప్పారు. వచ్చే వారం నుంచి ఈ యాప్‌ను అందుబాటులోకి తెస్తామని వివరించారు.

## బెదిరింపులు,సెటిల్‌మెంట్లు

# ఖాకీల లీలలు అన్నిన్ని కావయో !

- ఉన్నతాధికారుల నిఘా లోపంతో అక్రమాలు
- జోరుగా బెదిరింపులు, సెటిల్‌మెంట్లు



**హైదరాబాద్ సిటీ:** నగర శివారులోని ఖరీదైన కమిషనరేటలో కొంతమంది ఖాకీల లీలలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. పోలీస్ ఉన్నతాధికారుల నిఘా లోపంతోనే కొంతమంది ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలు, క్షేత్రస్థాయి అధికారులు రెచ్చిపోతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కమిషనరేట్ పరిధిలో అడ్మిన్ ఎస్సైలతో కలిసి అక్రమాలకు పాల్పడుతున్న ఇన్‌స్పెక్టర్ల బాగోతాలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో లోతుగా విశ్లేస్తున్న కొద్దీ మరికొంతమంది ఖాకీల గుట్టు బహిర్గతమవుతోంది.

### ఏసీపీగా నేనే వస్తున్నా..

దేశంలోనే అతిపెద్ద కాలనీ పరిధిలో ఉన్న ఓ ఏసీపీ పోస్టింగ్ విషయం నెలరోజుల ముందే తెలిసింది. స్థానికంగా ఉండే కొంతమంది వ్యాపారులకు డోంట్ వర్రీ.. తానే ఏసీపీగా వస్తున్నానని చెప్పుకున్నట్లు తెలిసింది. పార్లమెంట్ ఎన్నికల అనంతరం జరిగిన బదిలీల్లో ఆయన ఏసీపీగా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. ఆ తర్వాత కొద్దిరోజుల్లోనే తన కుటుంబంలో జరిగిన ఒక వేడుకకు సంబంధించిన కొన్ని పనులను ఉచితంగా చేయించుకున్నట్లు డివిజన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. సదరు ఏసీపీ కార్యాలయం సమీపంలోని ఎస్‌హెచ్‌వోతో కలిసి బిల్డర్‌కు అనుకూలంగా సెటిల్‌మెంట్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

2లో



## టిడిపి సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభి ంచిన సీఎం చంద్రబాబు

**అమరావతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు, ముందుగా, టీడీపీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తొలి సభ్యత్వం స్వీకరించి నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాస్ ,మాజీ మంత్రివర్యులు పీతల సుజాత , మరియు పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# అన్న చెల్లి ఆస్తుల లొల్లి.. మధ్యలో ప్రభుత్వం..!



అన్నాచెల్లెళ్ల ఆస్తుల గొడవ రోజురోజుకు ముదురుతోంది. రోజురోజుకు పీక్ లెవల్‌కు చేరుకుంటోంది. ఐదు నెలలుగా డైలీ ఎపిసోడ్ అయిపోయింది. మాజీ సీఎం జగన్, ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల మధ్య ఆస్తి పంపకాలు ఎటూ తేలడం లేదు. పైగా ఇద్దరు రాజకీయాల్లో ఉండటం..వారసత్వంగా నుంచి వచ్చిన ప్రాపర్టీస్‌పై వివాదం కాస్త టాక్ ఆఫ్‌ది టూ స్టేట్స్‌గా మారింది. అంతేకాదు మధ్యలో కూటమి సర్కార్ ఎంట్రీతో సీన్ మరింత ఇట్రెస్టింగ్ మారుతోంది. జగన్ కంపెనీ భూములపై పవన్ ఆరా తీయడం..అంతకముందు కుటుంబ గొడవపై జగన్‌ను కార్నర్ చేస్తూ చంద్రబాబు కామెంట్స్ చేయడంతో కొత్త చర్చ మొదలైంది.సరస్వతి పవర్ ఇండస్ట్రీస్‌కు చెందిన షేర్లు షర్మిల తన మీదకు బదిలీ చేసుకోవడం.. వివాదం కోర్టు మెట్లెక్కింది.

2లో



శాన్ ఫ్రాన్సిస్కోలో

# మంత్రి లోకేష్‌కు అపూర్వ స్వాగతం

## ఎయిర్ పోర్టులో స్వాగతం పలికిన ఐటి సర్వ్, ఎన్ఆర్ఐ టిడిపి ప్రతినిధులు

విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్

శాన్ ఫ్రాన్సిస్కో (యూఎస్ఏ): పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో నగరానికి చేరుకున్న రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కు అక్కడి తెలుగు ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ఘన స్వాగతం పలికారు. భారత దేశ ఐటీ రంగంలో హైదరాబాద్ హైటెక్ సిటీ పేరు చెప్పగానే చంద్రబాబు గుర్తుకు వస్తారు. 2000 సంవత్సరంలోనే విజన్ 2020 పేరుతో ఐటీ రంగం సాధించబోయే అభివృద్ధిని అంచనా వేసిన విజనరీ లీడర్ చంద్రబాబు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ 2047 నాటికి వికసిత్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో మంత్రి లోకేష్ కి స్వాగతం పలికేందుకు టీడీపీ ఎన్నారై నేతలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.ఏపీలో ఎన్డీఏ కూటమి 'అఖండ' విజయం సాధించిన తర్వాత తొలిసారిగా లోకేష్ అమెరికాలో పర్యటిస్తున్నారు. అక్టోబర్ 25 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు మంత్రి లోకేష్ అమెరికాలో పర్యటిస్తారు. ఈనెల 29న లాస్ వేగాస్ నగరంలో జరగనున్న ఐటీ సర్వ్ సినర్జీ' 9వ సదస్సుకు హాజరు కానున్నారు. 31న అట్లాంటాలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో లోకేష్ పాల్గొంటారు. ఎన్నారై టీడీపీ యూఎస్ఏ కో ఆర్డినేటర్ జయరాం కోమటి, ఎన్నారై టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ సాగర్ దొడ్డపనేని,

-మిగతా2లో

# శాన్ ఫ్రాన్సిస్కోలో మంత్రి లోకేష్ కు అపూర్వ స్వాగతం



స్థానిక టీడీపీ నేతలు శశి దొప్పలపూడి, శ్రీకాంత్ దొడ్డపనేని, టీడీపీ జోనల్ ఇన్ చార్జి రవి మందలపు, ఐటి సర్వ్ ప్రతినిధులు వినోద్ ఉప్పు, సతీష్ మండువ, సురేష్ మానుకొండ ఎయిర్ పోర్టులో మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికారు.



# బెదిరింపులు, సెటిల్‌మెంట్లు.. ఖాకీల లీలలు అన్నిన్ని కావయా !

**నాకు పోస్టింగ్ ఎలా వచ్చిందో తెలుసా ?**

ఇక మాదాపూర్ జోన్ నుంచి పారిశ్రామికవాడలో పోస్టింగ్ పొందిన ఇన్‌స్పెక్టర్‌కు ఆవేశం ఎక్కువ. ఎవరైనా ఫిర్యాదుదారులకు స్టేషన్‌లో అన్యాయం జరిగినా.. లేక ఇన్‌స్పెక్టర్ కేసు తప్పుదోవ పట్టిస్తున్నట్లు గుర్తించి నిలదీసినా.. 'అసలు నాకు పోస్టింగ్ ఎలా వచ్చిందో తెలుసా?' అని రంకెలేస్తారని ఆరోపణలు వస్తున్నాయి.

**సెక్టార్ ఎస్సైలూ.. తగ్గేదేలేదు**

సెక్టార్ ఎస్సైలు సైతం అక్రమ దందాలో తగ్గేదేలేదు అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. ఇటీవల ఇతర రాష్ట్రానికి చెందిన ఒక యజమాని బాలకార్మికుడితో పనిచేస్తున్నట్లు తెలిసింది. సెక్టార్ ఎస్సై సదరు యజమానిని స్టేషన్‌కు పిలిచి కేసు నమోదు చేస్తానని బెదిరించడంతోపాటు రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం.

# తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదు.. సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్



**అమరావతి పల్లె వెలుగు న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేలా వైసీపీ నేతలు కుట్ర పన్నుతున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంలోకి వైసీపీ నేతలు చొరబడ్డారని విమర్శించారు. ఎక్కడ ఇసుక దందా జరుగుతున్నా తిరుగుబాటు చేయండి, తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. మద్యం ఎమ్మార్పీ ధరపై ఒక్క రూపాయి కూడా ఎక్కువ చెల్లించవద్దని మందుబాబులను కోరారు.

ఇవాళ(శనివారం) తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సీఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీపై, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఎస్టీతో కలిపి రూ.97 లు అయ్యే సినరేజ్ ఛార్జీకి రూ.35లకే టెండర్ వేస్తామంటూ వైసీపీ నేతలు వచ్చారని అన్నారు. ఇసుక కొరత సృష్టించి బ్లాక్‌మార్కెటింగ్ చేసి తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలనే అతి తక్కువ ధరకు టెండర్లు వేశారని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా, ఉచిత ఇసుక స్ఫూర్తి దెబ్బతినకూడదనే సినరేజ్ ఛార్జీలు, జీఎస్టీ కూడా ఎత్తి వేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**చాలా వ్యవస్థలను గాడిలో పెట్టాం**

"నేను 1995 సీఎంనే.. కానీ 2014 సీఎంను కాదు. ఈసారి ఖచ్చితంగా రాజకీయ పరిపాలనే చేస్తా. విశ్వాసనీయతను నిలబెట్టుకుంటూ రాజకీయ ముసుగులో తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదు. ముఖ్యమంత్రి అయ్యాక పార్టీ వ్యవహారాలు పట్టించుకోవట్లేదని కేడర్ నుంచి వస్తున్న విమర్శలు అర్థం చేసుకోగలను. జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ రూ.10లక్షల కోట్లకు పైగా అప్పు భారం మోస్తున్నామనే విషయం గ్రహించాలి. మనం ఓ విషవలయంలో ఉన్నామని గుర్తించాలి. దీనిని పరిష్కరించేందుకు కొంత సమయం అవసరం. ఇప్పటికే చాలా వ్యవస్థలను గాడిలో పెట్టాం. మొన్నటి ఎన్నికల్లో రాక్షసుడితో యుద్ధం చేశాం. వైసీపీ నేతల వల్ల నష్టపోయిన కార్యకర్తలను ఆదుకుంటూనే, ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చాలి. ఏపీలో ఎక్కడ ఇసుక దందా జరుగుతున్నా తిరుగుబాటు చేయండి. నేను అండగా ఉంటా. జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా పెట్టిన తప్పుడు కేసులకు చట్ట పద్ధతిలోనే పరిష్కరిస్తా. ఎవ్వరూ తొందరపడొద్దు. ఎక్కువ అంచనాలు పెట్టేసుకుని ఎవ్వరూ నిరుత్సాహపడొద్దు. రాజకీయాల్లో ఎన్ని మార్పులు, సంస్కరణలు వచ్చినా, మూల సిద్ధాంతం ప్రజాసేవని మరవద్దు" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పాషా, నరహరిల సేవలు మరువలేనివి

**ఇబ్రహీంపట్నం/ యాచారం, అక్టోబరు 26 పల్లె వెలుగు న్యూస్** : పాషా నరహరిల సేవలు మరువలేనివని సీపీఎం నాయకులు అన్నారు. ఇబ్రహీంపట్నంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం పాషా నరహరి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.సామ్యేల్, మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్, నాయకులు బుగ్గరాములు, నర్సింహ, వెంకటేష్, ముసలయ్య, కృష్ణ, యాదగిరి, స్వప్న, షఫీయున్నీసా తదితరులున్నారు. అదేవిధంగా పాషా, నరహరిల ఆశయాలను నెరవేర్చేందుకు కమ్యునిస్టులు కృషి చేయాలని సీపీఎం యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ పిలుపునిచ్చారు. మేడిపల్లి, చింతపట్ల, కొత్తపల్లి తదితర గ్రామాల్లో పాషా, నరహరిల చిత్రపటాలకు కార్యకర్తలు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆలంపల్లి జగన్, వెంకటయ్య, యాదగిరి, మల్లేష్ తదితరులున్నారు.

# ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియన్సీ కార్యక్రమాలపై ఆ సంస్థ ప్రతినిధులు, అధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్రంలోని వివిధ గ్రామ పంచాయితీల్లో వీధి దీపాల నిర్వహణకు రూ.100 కోట్లు, పట్టణ ప్రాంతాలకు రూ.50 కోట్లను విడుదల చేయాలని సీఎం ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఇంధన వాడాకాన్ని తగ్గించేందుకు నూరు శాతం ఎల్ఈడి దీపాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయితీలను పూర్తిగా నిర్వీర్యం చేయడంతో పాటు వీధి దీపాల నిర్వహణకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించలేదన్నారు. సాంకేతికతను వినియోగించి వీధి దీపాల నిర్వహణను మానిటరింగ్ చేసి విద్యుత్ ఆదాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ఈడీ దీపాలు వినియోగించడం ద్వారా విద్యుత్ మిగులను 30 నుండి 60 శాతం వరకూ పెంచ వచ్చని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గత తెలుగు దేశం హయాంలో చేపట్టిన బెస్ట్ పాలసీలను మళ్లీ అమల్లోకి తెచ్చి ఇంధన సామర్థ్యంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచాలన్నారు. రాష్ట్రంలోని 55 వేల అంగన్వాడీ కేంద్రాల్లో వంటగ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టౌలను వినియోగించాలని, అందుకోసం ఎనర్జీ ఎఫిసియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. వీధి దీపాల నిర్వహణతో పాటు సమర్థ విద్యుత్ వినియోగానికి సంబంధించి నివేదిక ఇచ్చేందుకు ఆర్థికశాఖ, ఇంధన శాఖతో పాటు ఈఈఎస్ఎల్ ప్రతినిధులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సిఇఓ విశాల్ కపూర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎనర్జీ ఎఫిషియెన్సీ అంశాలకు సంబంధించి వివిధ అంశాలను సియంకు వివరించారు.

ఈఈఎస్ఎల్ తో ప్రభుత్వం అవగాహనా ఒప్పందం

రాష్ట్రంలో 1.5 లక్షల గృహాలకు ఎనర్జీ ఎఫిషియెంట్ ఉపకరణాలతో విద్యుత్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇఇఎస్ఎల్ సంస్థతో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్( ఈ ఎస్ ఎల్) రాష్ట్రంలో ఎనర్జీ ఎఫిషియెన్సీ పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏపీ ఎస్ హెచ్ సి ఎల్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్సీ కార్పొరేషన్ లిమిటెడ్) తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇఇఎస్ఎల్, హౌసింగ్ కార్పొరేషన్‌తో సమన్వయంతో అదనంగా మరో 9 లక్షల ఇళ్లకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి పి.నారాయణ, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఆర్థికశాఖ కార్యదర్శి జానకి, సియం కార్యదర్శి ప్రద్యుమ్న, ఎండి జెన్కో చక్రధర్ బాబు, ఏపి ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీస్ లిమిటెడ్ సిఇఓ విశాల్ కపూర్,ఇతర ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# అన్నా చెల్లి ఆస్తుల లొల్లి.. మధ్యలో ప్రభుత్వం..!

వాళ్లిద్దరి మధ్య గొడవ జరుగుతోన్న కంపెనీ షేర్లు, ఆస్తి చుట్టూ కాంట్రవర్సీ కమ్ముకుంది. ఇదే సరస్వతి ఇండస్ట్రీస్‌కు చెందిన 1515.93 ఎకరాల్లో ప్రకృతి సంపద, వాగులు, వంకలు, కొండ భూములు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దీనిపై స్పందించారు. పల్నాడు జిల్లాలో ఉన్న సరస్వతి పవర్ సంస్థకు చెందిన భూముల్లో ఎంత విస్తీర్ణంలో అటవీ భూములు ఉన్నాయనే దానిపై పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని అటవీశాఖ అధికారులను, పల్నాడు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

**చంద్రబాబు రియాక్ట్**

అయితే సీఎం చంద్రబాబు కూడా జగన్, షర్మిల ఆస్తుల గొడవపై ఆ మధ్య రియాక్ట్ అయ్యారు. కుటుంబ గొడవలను పెద్దగా చేసి చూపిస్తున్నారని..ఎవరి ఇంట్లో గొడవలు ఉండవంటూ జగన్ మాట్లాడటంపై చంద్రబాబు సీరియస్‌గా స్పందించారు. ఆస్తిలో వాటా ఇవ్వనంటూ తల్లీ-చెల్లిని కూడా రోడ్డుపైకి లాగిన జగన్ తమను నిందిస్తున్నారని మండిపడ్డారు.

ఆస్తిలో వాటా ఇవ్వాలంటే తనను విమర్శించకూడదని చెల్లికి కండిషన్లు పెట్టేవాడిని ఏమనాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు సీఎం చంద్రబాబు, ఇటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కామెంట్స్‌తో ఈ ఇష్యూ ఇంట్రెస్టింగ్‌గా మారింది. పరోక్షంగా షర్మిలకు చంద్రబాబు మద్దతు ఉందని ఇప్పటివరకు ప్రచారం జరిగింది. ప్రస్తుత పరిస్థితులు చూస్తే ఏపీ సర్కార్ డైరెక్టుగా జగన్, షర్మిల ఆస్తుల విషయంలో ఇన్వాల్ అవుతుందన్నట్లు కనిపిస్తోంది.

**అందుకే జగన్ ట్రైబ్యునల్‌కు..?**

సరస్వతీ ఇండస్ట్రీస్ షేర్స్ ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉందంటున్నారు వైసీపీ నేతలు. తెలంగాణ హైకోర్టు స్టేటస్ కో ఇచ్చినా.. ఆ కంపెనీ షేర్స్‌ను విజయమ్మ..షర్మిలకు బదలాయింపు చేశారని చెప్తున్నారు. అటాచ్‌మెంట్‌లో ఉన్న ఆస్తుల షేర్ల బదిలీతో జగన్ బెయిల్ రద్దు అయ్యే ప్రమాదం ఉందని..అందుకే జగన్ ట్రైబ్యునల్‌కు వెళ్లారని చెప్పుకొస్తున్నారు. టీడీపీ చేస్తున్న కుట్రలో భాగం అయినందునే షర్మిల, విజయమ్మపై జగన్ పిటీషన్ వేయాల్సి వచ్చిందని వైవీ సుబ్బారెడ్డి వివరించారు. బెయిల్ రద్దు కాకుండా ఉండటం కోసమే న్యాయ నిపుణుల సూచనతో జగన్ పిటిషన్ వేశారంటున్నారు.

జగన్‌కు ఆయన సోదరి షర్మిల మధ్య 2019లో ఆస్తి పంపకాలపై ఓ ఒప్పందం జరిగింది. ఆ అగ్రిమెంట్ ప్రకారం ఇప్పటికే ఉన్న కోర్టు వివాదాలు కొలిక్కి వచ్చిన తర్వాత ఆస్తులు, కంపెనీల్లో వాటాల బదిలీ చేసుకోవాలని అనుకున్నారు. అయితే 2021 మార్చిలో జగన్ చేసిన గిఫ్ట్ డీడ్ ఆధారంగా సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్‌కు చెందిన షేర్లను షర్మిల తన పేరు మీదకు బదిలీ చేసుకున్నారు.

తనను ఇబ్బంది పెట్టడానికే రాజకీయ ప్రత్యర్థులతో కలిసి షర్మిల కంపెనీ షేర్లను బదిలీ చేసుకున్నట్టు భావిస్తున్నారు జగన్. అందుకే ఆయన ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేశారని జగన్ సన్నిహితులు చెప్తున్నారు. జగన్ పిటీషన్ వేయడంపై షర్మిల ఇష్యూ చేయడం మరింత రచ్చకు దారితీసింది. సేమ్‌టైమ్ సరస్వతీ ఇండస్ట్రీస్ భూములపై ఏపీ సర్కార్ ఆరా తీయడం చర్చనీయాంశం అవుతుంది.

# జగన్ కుటుంబ వివాదంలో టీడీపీ జోక్యం చేసుకోదు

**రాజమండ్రి పల్లె వెలుగు న్యూస్** : మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబ వివాదంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం టీడీపీకి లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. తల్లిని కోర్టుకు ఈడ్చిన జగన్ క్యారెక్టర్ ఎంటో దేశమంతా అర్థమైందని అన్నారు. తల్లికి, కుమారుడికి మధ్య ఆస్తుల ఎంఓయూ ఉంటుందని దేశంలో తొలిసారిగా తెలిసిందని చెప్పారు. సొంత చెల్లికి న్యాయం చేయలేని జగన్ రాష్ట్ర ప్రజలకు ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ఉచిత ఇసుక అమల్లో సమస్యలు గుర్తించామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

జిల్లాలకు సంబంధించిన సమస్యలపై ఇవాళ(శనివారం) అధికారులతో సమావేశంలో చర్చించామని తెలిపారు. మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు మీడియా సమావేశంలో పాల్గొని అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... ఓపెన్ ఇసుక రీచ్‌ల్లో వారం రోజుల్లో ఇసుక తవ్వకాలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించామని అన్నారు.

వైసీపీ పాలనలో టన్ను ఇసుక రూ.625 ఉంటే ప్రస్తుతం టన్ను ఇసుక రూ. 215కే అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. రోడ్ల మరమ్మతులు మూడు నెలల్లోనే పూర్తి చేయాలని నిర్ణయించామని అన్నారు. ఇరిగేషన్ నిర్వహణ కోసం రూ. 980 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా రూ. 275 కోట్లు మాత్రమే ఇరిగేషన్ నిర్వహణ కోసం ఖర్చు చేశారని చెప్పారు. లిఫ్ట్ ఇరిగేషన్‌లకు పూర్వ వైభవం తీసుకువస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.



# ధరల నియంత్రణపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి, అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్** : ధరల నియంత్రణ, మార్కెట్ ఇంటర్వెన్షన్లపై ఏపీ ప్రభుత్వం (%ూూ +శీజ%) కీలక నిర్ణయం తీసుకుంది. ధరల నియంత్రణ, మార్కెట్ ఇంటర్వెన్షన్లపై మంత్రుల కమిటీని సర్కార్ ఏర్పాటు చేసింది. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ (%వీఱఅఱర్‌వతీ చీఋవఅఎశ్రీఋ మీఱఅశీ్ఞుతీ%) నేతృత్వంలో మంత్రుల కమిటీ ఏర్పాటైంది. కమిటీలో సభ్యులుగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ ఎక్స్‌అఫీషియో కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారని ప్రభుత్వం పేర్కొంది. నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఆకస్మికంగా ఎందుకు పెరుగుతున్నాయన్న అంశంపై అధ్యయనం చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

నిత్యావసరాలు, కూరగాయల ధరల తగ్గింపునకు చేపట్టాల్సిన చర్యలపైనా సిఫార్సులు చేయాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది. ఉత్పత్తి, సప్లై, డిమాండ్ , ధరలకు సంబంధించిన అంశాలు, పంటల తీరు, ఎగుమతులు, దిగుమతులపై కూడా అధ్యయనం చేయాల్సిందిగా ఆదేశించింది. వినియోగదారులకు అందుబాటు ధరల్లో నిత్యావసరాలు, కూరగాయలు లభించేలా తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇవ్వాలని తెలిపింది. ధరలు నియంత్రణలోకి తెచ్చేందుకు అవసరమైన యంత్రాంగం రూపకల్పనకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఈ అంశాలపై ఓ డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని ఆర్డర్స్ వేసింది. ధరలు పెరిగినప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్‌ను అమలు చేసేలా శాశ్వత ప్రాతిపదికన ధరల నియంత్రణ నిధిని ఏర్పాటు చేసేందుకు సూచనలు ఇవ్వాలని వెల్లడించింది.

ధరల పెరుగుదల , నియంత్రణ, మార్కెట్ ఇంటర్వెన్షన్లపై అధికారుల కమిటీ ఇచ్చిన సిఫార్సులను అధ్యయనం చేయాలని సూచించింది. ఆహార పంటలు, నిత్యావసరాలకు సంబంధించి ఉత్పత్తి, సరఫరా, నిల్వలకు సంబంధించి దీర్ఘ, స్వల్పకాలిక ప్రణాళికల అమలుపైనా ప్రభుత్వం సిఫార్సులు కోరింది. ఉత్పత్తి, నిల్వల్లో ఆధునిక టెక్నాలజీ వినియోగం ద్వారా ఏడాది పొడవునా ధరల్ని నియంత్రణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వ్యవసాయదారులు, మిల్లర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ , ఆహారధాన్యాలు, పప్పు దినుసులు, వంటనూనె డీలర్లు, ఎగుమతి, దిగుమతిదార్లతో సమావేశం కావాలని ఆదేశించింది. అధ్యయనం అనంతరం తదుపరి నిర్ణయం కోసం సమగ్ర నివేదిక సమర్పించాలని మంత్రుల కమిటీకి ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ప్రమాదాలను నివారిద్దాం

## రోడ్డు ప్రమాదాల సమీక్షలో కలెక్టర్, ఎస్పీ

**అనంతపురం టౌన, అక్టోబరు** : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి.. జీవితాలను కాపాడుదామని కలెక్టరు డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులతో అన్నారు. కలెక్టరేట్‌లో రోడ్డు ప్రమాదాల నివారణపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో రోజూ ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల కారణంగా కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. రోడ్డు భద్రతపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్‌లలో లైటింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించాలని సూచించారు. క్రమం తప్పకుండా హెల్మెట్లు ధరించేవారిని గుర్తించి.. నగదు బహుమతి అందించి అభినందించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో సీసీ కెమెరాల ఇనస్టలేషనకు చర్యలు తీసుకోవాలని నగరపాలిక అధికారులను ఆదేశించారు.

బ్లాక్ స్పాట్‌లలో మళ్లీ ప్రమాదాలు: ఎస్పీ

ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి.. నివారణ చర్యలు తీసుకుంటున్నామని, అయినా అదే ప్రాంతాల్లో మళ్లీ ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్పీ జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ స్పాట్‌లపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాలలో ఆర్టీసీ బస్సులను అతివేగంగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీ పరంగా తీసుకుంటున్న చర్యలను ఆర్ఎం సుమంత వివరించారు. సమావేశంలో డీటీసీ వీర్రాజు, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డీఎంహెచఓ డాక్టర్ ఈబీ దేవి, డీసీహెచఎస డాక్టర్ రవికుమార్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, నేషనల్ హైవే అధికారులు, ట్రాఫిక్ సీఐలు పాల్గొన్నారు.










# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్



## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 26. పల్లె వెలుగు న్యూస్** పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పోలీసు ఆయుధాల ప్రదర్శన ఓపెన్ హౌజ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాగానే పోలీసు జాగిలం హాని మరియు హ్యాండ్లర్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, వాటి పనితీరు, పరికరాలు, సాంకేతిక సాధనలను గురించి ఎస్పీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పోలీసుల విధులు, వారు వాడే ఆయుధాలు, పరికరాలు, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలను విద్యార్థి దశలోనే తెలుసుకోడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని, క్రమశిక్షణ అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు అందరూ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు.



ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు.

ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలో పోలీసులు వాడే 410 డిపి మస్కట్, 7.62 ఎమ్ఎమ్ బోల్ట్ యాక్షన్ రైఫెల్, 7.62 ఎమ్ఎమ్ ఎస్ఎల్అర్ 7.62 ఎమ్ఎమ్ , ఏకే 47 రైఫెల్ ,9 ఎమ్ఎమ్ కార్బన్ ,9 ఎమ్ఎమ్ పిస్టల్ ,పిస్టల్ ,ఎమ్ఎమ్ పిపిఎల్ ,ఫెడరల్ గ్యాస్ గన్, టియర్ స్మోక్ గ్రనేడ్స్ ,టియర్ స్మోక్ షెల్ , 303 రఫీల్,ఫైబర్ లాఠీ ,హెల్మెట్ స్టోన్ గార్డ్,బాడీ ప్రొటెక్టోర్,పోలీసు వయర్ లెస్ కమ్యూనికేషన్,ట్రాఫిక్ పోలీసులు వాడే పరికరాలు,హాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టోర్ ,డీప్ సర్చ్ మెటల్ డిటెక్టోర్ డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టోర్ మొదలగు పరికరాలు అవి పనిచేయు విధానం గురించి ఎస్పీ విద్యార్థులకు, ప్రజలకు స్వయంగా వివరించారు. అనంతరం పోలీస్ జాగిలం హనీ మార్షల్ విన్యాసంలో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీ గారికి పోలీసు జాగిలం హాని మరియు హ్యాండ్లర్ గౌరవ వందనం చేశారు. తర్వాత జాగిలం పేలుడు పదార్థాలు ఉంచిన బాక్సులను గుర్తించాయి. అంతేకాక పోలీసు జాగిలాలు పేలుడు పదార్థాలు మరియు హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం జాగిలాలు విధులు నిర్వహిస్తాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగందర్ బాబు ఆర్మ్డు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.



# మార్చి లోపు తుడా టవర్స్ నిర్మాణాలు పూర్తి చేస్తాం.







## తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్యలి

**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్** వచ్చే ఏడాది 2025 మార్చి లోపు తుడా టవర్స్ నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా)ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తెలిపారు. నగరంలోని రాయలచెరువు రోడ్డులో తుడా ఆధ్వర్యంలో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ పనులను ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య శనివారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం తుడా కార్యాలయంలో అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ తుడా టవర్స్ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా 3.6 ఎకరాల స్థలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నామని అన్నారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 13 అంతస్థులతో తుడా టవర్స్ నిర్మిస్తున్నామని అన్నారు. గ్రౌండ్, ఒకటవ అంతస్థుల్లో 27 దుకాణాలతో వాణిజ్య సముదాయాలు, రెండు, మూడు, నాలుగు అంతస్థులలో ఆఫీస్ ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా ఫ్లాట్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. నివసించేందుకు 230 ప్లాట్లు ఉంటాయని, అందులో 42 డబుల్ బెడ్ రూమ్స్, 152 ట్రిబుల్ బెడ్ రూమ్స్, నాలుగు బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ 32 ఉంటాయని అన్నారు. విశాలమైన పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వాణిజ్య సముదాయాలు, ఫ్లాట్స్ కు వేర్వేరుగా లిఫ్ట్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 2025 మార్చి లోపు అన్ని పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని అన్నారు. విస్తృతంగా ప్రచారం చేసేందుకు నూతనంగా బ్రోచర్ కూడా తయారు చేయించామని ఇందులో అన్ని వివరాలు పొందుపరిచామని అన్నారు. ఈ పరిశీలన , సమావేశంలో కార్యదర్శి వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, సలహాదారులు రామకృష్ణ రావు, ఈఈ రవీంద్రయ్య, కె.పి.సి సంస్థ ఈ.డి.సుశీల్ కుమార్, తదితరులు ఉన్నారు.

# ఎంపీ బైరెడ్డి శబరి నాయకత్వంలో టీడీపీ సభ్యత్వంకు విశేష స్పందన

**-అభివృద్ధి, సంక్షేమం టీడీపీ ప్రభుత్వ ధ్యేయం**

**-విజనరీ నేత సీఎం చంద్రబాబు**


**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 26. పల్లె వెలుగు న్యూస్** తెలుగుదేశం పార్టీకీ పునాది కార్యకర్తలు అని, ప్రతి కార్యకర్త టీడీపీ సభ్యత్వం తీసుకోవాలని, నంద్యాల పార్లమెంట్ లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో అధిక సంఖ్యలో సభ్యత్వం నమోదు చేయించి రికార్డ్ సృష్టిద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నాయకత్వంలో నంద్యాల పార్లమెంట్ పరిధిలోని నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ కార్యకర్తల సభ్యత్వ కోసం నందికొట్కూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటిలో, నంద్యాల నియోజకవర్గం కార్యకర్తల సభ్యత్వం కోసం నంద్యాల పట్టణంలోని రాజారెడ్డి ఫంక్షన్ హాల్ లో, పాణ్యం నియోజకవర్గం కార్యకర్తల కోసం కల్లూరు మండలం రూరల్, అర్బన్ కార్యకర్తల కోసం కర్నూలు నగరంలోని కర్నూలు కన్వెక్షన్ సెంటర్ (బైరెడ్డి ఫంక్షన్ హాల్ ) లో టీడీపీ సభ్యత్వ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి కంప్యూటర్, ల్యాప్ టాప్, సెల్ ఫోన్ ల ద్వారా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు ఎంపీ బైరెడ్డి శబరి కి కేటాయించిన రెపరల్ కోడ్ 18504582 కు సభ్యత్వం చేయించేందుకు పోటీపడ్డారు. ఎంపీ శబరి ఏర్పాటు చేసిన టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు , దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే టీడీపీని ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి తెచ్చారని కొనియాడారు. విజనరీ నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారద్యంలో టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంను సమానంగా రాష్ట్రంలో ముందుకు తీసుకెళ్లుతున్నారని, ఇది టీడీపీ నాయకులు, కార్యకర్తల సంఘటితంతోనే సాధ్యమౌతోందని అన్నారు.



టీడీపీ సభ్యత్వ రుసుము ఎప్పటిలాగే రూ. 100 లు, ఏదైనా అనివార్య కారణాల వల్ల టీడీపీ సభ్యుడు మరణిస్తే మట్టి ఖర్చుల క్రింద పార్టీ వెంటనే రూ. 10 వేలు, రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని, పాత వారు సభ్యత్వం రెన్యూవల్ చేసుకోవాలని, కొత్త వారు టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని, ఈ సభ్యత్వం 2024- 2026 వరకు ఉంటుందని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ జడ్ పి టీ సి నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, శ్రీనివాసనాయుడు, వెంకటేశ్వర్లు,నంద్యాల టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, అజయ్, కోడూరు సంజీవరెడ్డి, బొమ్మిరెడ్డి, గణపం పుల్లారెడ్డి,పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మల్లెల పుల్లారెడ్డి, కల్లూరు శివారెడ్డి, ఈశ్వరయ్య, తదితరులు సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు.

# భగవాన్ ధన్వంతరి స్వామి జయంతి మహోత్సవము జయప్రదం చేయండి



**నంద్యాల బ్యూరో . అక్టోబర్ 26. పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల పట్టణంలో స్టేట్ బ్యాంక్ కాలనీ లోని త్యాగరాజ నగర్ నందు సీతారాను లక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి దేవస్థానం నందు నాయిబ్రాహ్మణ కులదైవమైన వైద్యనారాయణ శ్రీ భగవాన్ ధన్వంతరి స్వామి జయంతి తేది 29-10-2024వ తేది మంగళవారం జరుపుటకు బ్రాహ్మణోత్తములచే నిర్ణయించడమైనదని ఆలయ కమిటీ చైర్మన్ ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు తెలిపారు.తేది 29-10-2024 మంగళవారం ఉ 8-00 గం.. నుండి ధన్వంతరి స్వామి అభిషేకము మరియు హెూమము తదితర పూజా కార్యక్రమములు జరుపబడును మరియు ఆయుర్వేద వైద్యులకు, వాయిద్యకారులకు మరియు పెద్దలకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడును.కావున భక్తులందరు మరియు నాయి బ్రాహ్మణ బంధుమిత్రులు అందరూ సదరు కార్యక్రమము యందు పాల్గొని జయప్రదం చేసి తీర్థ ప్రసాదములు గైకొని ధన్వంతరి స్వామి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు కోరారు.

# సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపిక

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 26. పల్లె వెలుగు న్యూస్** :సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపిక ఈ నెలలో అనగా (20/10/2024 - 25/10/2024) మధ్యలో జరిగిన 68వ రాష్ట్ర స్థాయిలో ఇంటర్- డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ లో ఫెన్సింగ్ వ్యక్తిగత విభాగంలో ఇప్పి మరియు గ్రూప్ ఈవెంట్ లో బుక్కే జీవన గోల్డ్ మెడల్ సాధించడం జరిగినది. పాఠశాల చైర్మన్ సుధాకర్ , ప్రిన్సిపల్ మరియు ఫిజికల్ డైరెక్టర్ విద్యార్థినిని సన్మానించారు.అలాగే జాతీయ స్థాయి లో తన ప్రతిభను చూపించాలాని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు

**-రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**



**బనగానపల్లె, అక్టోబర్ 26.పల్లె వెలుగు న్యూస్** ఇచ్చిన మాటపై ఈ ప్రజా ప్రభుత్వం నిలబడుతోందని, మేనిపెస్టోలో తెలిపిన ప్రతీ హామీ నెరవేర్చేందుకు కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నామని, త్వరలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో.. ఇసుకను పూర్తిగా ప్రజలకు ఉచితంగా ఇవ్వాలన్న గొప్ప నిర్ణయం తీసుకున్నముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్ర పటానికి మంత్రి పాలభిషేకం చేశారు.లి

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో, సూపర్ సిక్స్ లో పెట్టిన పథకాలను ఒక్కొక్కటిగా దశల వారీగా అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజల చేత ఎన్నుకొబడ్డ ప్రభుత్వం.. కూటమికి అత్యధిక మెజార్టీ అందించి.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ప్రజలు నిలబెట్టారన్నారు. నాడు ఉచిత ఇసుక ఇస్తామని ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి.. నేడు ఇసుకపై వచ్చే కోట్ల రూపాయుల ఆదాయాన్ని సైతం ప్రభుత్వం వదులుకోవడానికి సిద్ధపడిందన్నారు. నేడు ఉచిత ఇసుకపై ఆధారపడి వివిధ రంగాలకు చెందిన 21 రకాల భవన నిర్మాణ అనుబంధ రంగ కార్మికులు జీవిస్తున్నారు.. నేడు ఎక్కడి నుంచైనా ఉచితంగా ఇసుకను తీసుకువెళ్లే వెసులు బాటు ప్రభుత్వం ప్రజలకు కల్పించిందన్నారు. గ్రామాల్లో రైతులు, ప్రజలు నేడు ట్రాక్టర్ మీద కూడా ఉచితంగా ఇసుక తీసుకపోవచ్చన్నారు.. ఇసుక రీచ్ లలో జీఎస్టీ, సీనరేజీ రాయిల్టీ ఇవన్నీ రద్దు చేసిన ప్రభుత్వం నేడు కేవలం లోడింగ్ కు మాత్రమే ఛార్జ్ వసూలు చేస్తోందన్నారు.. ఇసుక లోడింగ్ ను కూడా స్వంత వాహనం ద్వారా చేసుకునే వారికి ఎటువంటి ఛార్జీలు ఉండకుండా నూతన ఇసుక పాలసీని తీసుకొచ్చా మన్నారు.

ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని అమలు చేయడం ద్వారా మౌలిక సదుపాయాల రంగంలోని కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లాలో ఇసుక రీచ్ లు లేని నేపథ్యంలో ఇసుక డంపింగ్ యార్డ్ లు కూడా త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ డంపింగ్ యార్డ్ ల ద్వారా ప్రజలకు ఉచిత ఇసుక అందిస్తామని, అయితే వీరిపై ట్రాన్స్ పోర్ట్ ఛార్జీలు మాత్రం వసూలు చేయడం జరుగుతుందన్నారు.. ఇది ప్రజా ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం కాబట్టి ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను వారికి కల్పిస్తోందన్నారు. సూపర్ సిక్స్ ను విజయవం తంగా అమలు చేస్తామని, గతంలో 3 వేలు ఉన్న పెన్షన్, రూ. 4 వేలకు పెంచడం జరిగిందన్నారు. వైసీపీ నాయకులు చేతకాని దద్దమ్మలు.. అనేక అవాస్తవమైన ఆరోపణలతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు కూడా



సాక్షి పత్రికలో పచ్చి అబద్ధాలతో వార్తలు రాసే పరిస్థితి.. మేము ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చి, అమలు చేసే ప్రయత్నం చేస్తోంటే, దానిపై కూడా అవాస్తవాలు ప్రచారం చేస్తూ, ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.. కానీ ప్రజలు అన్ని విషయాలు గమనిస్తారనే విషయం వైసీపీ నేతలు గుర్తించుకోవాలని మంత్రి వైసీపీ నాయకులకు హితవు పలికారు.

# ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసుకోవాలి

**పార్టీ సభ్యత్వం ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయి...**

**ఎం.పి బస్తిపాటి నాగరాజు**



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు కోరారు.. నగరంలోని తన కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎం.పి, పార్టీ సభ్యత్వాలను నమోదు చేయించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలు కలగడంతో పాటు , పార్టీలో గుర్తింపు లభిస్తుందన్నారు.. కేవలం రూ.100 తో సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమాతో తో పాటు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుందని తెలిపారు... ఇక ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసుకొని కుటుంబానికి అండగా నిలవాలన్న ఆయన.. రాష్ట్రంలోనే కర్నూలు జిల్లాలో అధికంగా పార్టీ సభ్యత్వాలు నమోదు అయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు... అంతకు ముందు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో నిర్వహించిన టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎం.పి నాగరాజు , పార్టీ సభ్యత్వం తీసుకున్నారు...

# జిల్లాలో కొత్తగా 3 స్కానింగ్ కేంద్రాలకు అనుమతి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో..** జిల్లాలో కొత్తగా 3 స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ లకు జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ (%ూజ ఇ ూౌచీఱ ూాష్%) ఆమోదం తెలపడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు..

శనివారం కలెక్టర్ ఛాంబర్ లో కి సంబంధించిన జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా జిల్లాలో యాక్ట్ అమలు పై వైద్యాధికారులతో చర్చించి తగు సూచనలు ఇచ్చారు.. గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకి అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు..ఆడపిల్లల సంరక్షణ కొరకు జిల్లా అంతటా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ వైద్యశాఖ అధికారులకు సూచించారు.. తదనంతరం జిల్లా స్థాయి సలహా కమిటీ తనిఖీ చేసి సిఫారసు చేసిన 3 కొత్త స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్లకు, 9 రెన్యువల్ లకు, 6 సవరణలకి సంబంధించిన



దరఖాస్తులను కమిటి ఆమోదించడమైనదని కలెక్టర్ పేర్కొన్నారు..

కార్యక్రమంలో 7వ అదనపు జిల్లా జడ్జి భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్, నోడల్ ఆఫీసర్ డా.నాగప్రసాద్ బాబు, %చీ+ూ% ప్రతినిధి డా.బాలమద్దయ్య, ఎస్ఐ ప్రేమ, ప్రోగ్రామ్ కన్సల్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించాలి..

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్ టిజివి సంస్థల తరుపున మున్సిపాలిటీకి హైపో ద్రావణం**

**ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పిన మంత్రి**

**దోమల నివారణకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**నగరపాలక అధికారులతో రాష్ట్ర మంత్రి టి.జి. భరత్ సమీక్ష**

**కార్పొరేటర్లు తెలిపిన సమస్యలకు ప్రాధాన్యమివ్వాలి.. మంత్రి టి.జి భరత్**







**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో...**కర్నూలు నగరంలో దోమల సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు తమ టిజివి సంస్థల తరుపున హైపో ద్రావణాన్ని నగరపాలక సంస్థకు ఉచితంగా అందజేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. హైపో ద్రావణాన్ని నగరవీధుల్లో పిచికారీ చేయాలని చెప్పారు. నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సత్వరం పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో నగర అభివృద్ధి పనులపై నగరపాలక అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముందుగా సచివాలయ అడ్మిన్లతో మంత్రి సమావేశమయ్యారు. సచివాలయ సిబ్బంది స్థానిక కార్పొరేటర్లతో సమన్వయం చేసుకుంటూ, క్షేత్ర స్థాయిలో సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఏవైనా కష్టతరమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకోరావాలని సూచించారు.

అనంతరం అధికారులతో పెండింగ్ పనులపై సమీక్ష నిర్వహించారు. ముందుగా గత నెల 30న నిర్వహించిన సమీక్షకు సంబంధించిన పనుల పురోగతిని మంత్రికి అధికారులు వివరించారు. అనంతరం తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రతి ఇంటికి పగటి సమయంలో నీరు అందించే లక్ష్యానికి సంబంధించి పురోగతి, చేపట్టిన చర్యలపై మంత్రి ఆరా తీశారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఆదేశించారు. పార్కు స్థలాల అన్యాక్రాంతం, రహదారుల ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. బంగారుపేట వెనుక రహదారి విస్తరణ పనులు వేగం పెంచాలన్నారు.

గార్గేయపురం డంప్‌యార్డు వద్ద మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ప్లాంట్ నిర్మాణ పనులపై అడిగి తెలుసుకున్న మంత్రి, వాటి నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య తాత్కాలిక కార్మికుల పనితీరు, హాజరుపై మంత్రి ఆరా తీశారు. ప్రజల నుండి ఫిర్యాదులు లేకుండా పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలన్నారు. అలాగే పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అర్బన్ డెవలప్మెంట్‌పై మంత్రికి అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అలాగే ట్రాఫిక్ రద్దీ నివారణకు రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. బళ్ళారి చౌరస్తా నుండి బస్టాండ్ వద్దకు ఎస్.ఏ.పి. క్యాంపు మీదుగా రహదారి నిర్మాణానికీ సంబంధించిన అనుమతుల ప్రక్రియ ఐ.జి స్థాయిలో ఉందని, త్వరలో అన్ని పూర్తై పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల వద్ద మలుపు విస్తరణకు సంబంధించి ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలిస్తారని, దుకాణదారులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపిస్తామన్నారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట వరకు రహదారి విస్తరణకు సంబంధించి స్థల బాధితులకు న్యాయం చేసి పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. నగరాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, విధులకు గైర్హాజరై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. నగరంలో ఏ ప్రాంతానికి ఎంత నీరు సరఫరా అవుతుందనే సమాచారం ప్రస్తుతం లేదని, అందుకోసం విజయవాడ కార్పొరేషన్ చేపట్టిన విధంగా స్కాడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ఆనంద్ థియేటర్ ఎదుట హంద్రీ నది తీరాన, బుధవారపేట ప్రాంతాల్లో పార్కుల నిర్మాణానికి అడుగులు వేస్తున్నామన్నారు. అన్యాక్రాంతం కాబడిన పార్కులను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకుని, అభివృద్ధి చేస్తామన్నారు. వీధికుక్కలకు ఆపరేషన్లు చేసేందుకు అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు.

సమావేశంలో కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి క్రిష్ణ, ఆరోగ్యధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్.ఈ. రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, డిసిపి సంధ్య, సూపరింటెండెంట్ సుబ్బన్న, రామకృష్ణ, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ధార్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**





**ఆళ్ళగడ్డ ప్రతినిధి. అక్టోబర్ 26. పల్లె వెలుగు న్యూస్** :ధార్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ మండలం, బాచేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం ఎస్సీ కాలనీలోని శ్రీ రామాలయం నందు ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, ప్రతి రోజు స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన, శనివారం భజన మరియు హరికథా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్లాల రఘునాథ శర్మ, అర్చకులు పుల్లయ్య శర్మ, సర్పంచ్ నాగేంద్ర, ఎం.పి.టి.సి. సభ్యులు ధర్మ ప్రచార మండలి సభ్యులు కశెట్టి నాగేశ్వరరావు, టి.వి.వీరాంజనేయ రావు, కశెట్టి నాగిరెడ్డి, రాటాల శ్రీనివాసులు, బద్రివరసయ్య గారి పాములేటి, రాటాల లక్ష్మీ నారాయణ, పాపగారి నరసింహారావు, భద్రి నరసింహుడు, తెలుగు లింగమయ్య, శీలం హరినాథ రెడ్డి, శీలం రామేశ్వర రెడ్డి, గొల్ల శ్రీరాములు, కల్లూరి తిరిపేలు, గుండా నరసింహయ్య , తోటంశెట్టి సుబ్రహ్మణ్యంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



# మహానందిలో డీఈఓ పూజలు

**మహానంది అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్** మహానందీశ్వరుని సన్నిధిలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి పూజలు నిర్వహించారు.శనివారం స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన ఆయనకు ఎంఈఓ రామసుబ్బయ్య,ఆలయ అధికారులు స్వాగతం పలికారు.అనంతరం శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆనవాయితీ ప్రకారం వేదపండితులు రవిశంకర్ అవధాని,నాగేశ్వర శర్మ,హనుమంతురావులు కండువా కప్పి వేదాశీర్వచనంతో పాటు స్వామివార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించేముందు స్వామివారి దర్శనానికి వచ్చానని తెలిపారు.త్వరలోనే జిల్లాలోని ప్రతి పాఠశాలను తనిఖీ చేసి లోటుపాట్లు ఏవైనా ఉంటే సరిచేసేవిదంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రధానంగా ప్రభుత్వ వసతి గృహాలు తనిఖీ చేసి ఒకరోజు రాత్రి అక్కడే బస చేసి విద్యార్థులకు ఏసమస్యలు ఉన్నాయో తెలుసుకుని సాలుచేస్తామన్నారు.వారి వెంట ప్రధానోపాధ్యాయులు బాలిరెడ్డి,వెంకట రెడ్డి,హనుమంతరావు,ఎం ఆర్ పి చిన్న తిమ్మయ్య,ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోండి. తహశీల్దార్ రత్న రాధిక,



**ఆత్మకూరు అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్** మండలంలోని గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలను ఆయా గ్రామాలకు చెందిన రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీ ల్దార్ రత్న రాధిక అన్నారు, శనివారం మండలంలోని సిద్దాపురం గ్రామంలో రెవెన్యూ అధికారులు గ్రామసభ లనునిర్వహించారు, ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఈనెల 24 నుంచి ఆయా గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారవేదిక గ్రామసభలనునిర్వహించామన్నారు,సిద్దాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో రీసర్వ్ సంబంధిత భూ సమస్యలు అయినా జాయింట్ ఎల్ పి ఎల్ సబ్ డివిజన్ కోసం(3), విస్తరణ మార్పు కోసం,(14 ), మొత్తం 17 వినతులువచ్చాయన్నారు, వీటినిపరిశీలించిఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి త్వరత గతిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు,ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు,

# రైతుల పొలాలకు సాగునీరు ఇవ్వాలి



**కొత్తపల్లి: అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్** గ్రామాల్లో ఉన్న రైతుల పొలాలకు సాగునీరు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యేసు రత్నం తెలిపారు. శనివారం మండల కేంద్రమైన కొత్తపల్లి లో ఉన్న సరస్వతి పాఠశాల ఆవరణంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సంజీవ రాయుడు అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల 2 వ మహాసభ నిర్వహించారు. ముందుగా సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. సిపిఎం మండల నాయకులు స్వాములు సమావేశంలో పార్టీ కోసం ప్రజా సమస్యల కోసం అమరులైన పలువురికి నివాళులర్పించేందుకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం కొత్తపల్లి మండల సమస్యలపై పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో ఉన్న రైతులకు సాగునీరు అందించి బీడు భూములను సస్యశ్యామలం చేయాలి అన్నారు. మండలంలో ఉన్న ఎత్తిపోతల ద్వారా చెరువులను నీటితో నింపాలి అన్నారు. జడ్డువారి పల్లి, ఎదురుపాడు, బావాపురం, లింగాపురం, నందికుంట, దుద్యాల, కొత్తపల్లి, గ్రామాల్లో ఉన్న మెట్ట భూముల రైతుల పొలాలకు సాగునీరు ఇవ్వాలి. దళిత గిరిజన సమస్యలపై కేంద్రీకృతం చేసి పనిచేయాలి. జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలి అని తెలిపారు. అనంతరం కొత్తపల్లి మండల కమిటీని ఎన్నుకున్నారు. సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గా ఎన్ స్వాములు కమిటీ సభ్యులుగా సంజీవ రాయుడు ఎన్ దాసు జి దాసు కే దినేష్ సత్యరాజు జ్ఞానసురుడు ఏసన్న లను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దాసు దేవకుమార్ ఏసన్న జ్ఞానవరం రాజేష్ గోపాల్ ధర్మరాజు దినేష్ భరత్ చిన్న స్వామి పలువురు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభ



**జూపాడుబంగ్లా అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్**

మండల పరిధిలోని జరిగిన రీ సర్వేలో ఏర్పడ్డ భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభ ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్పేర్కొన్నారు. జూపాడు బంగ్లా మండలలో తర్తూర్ గ్రామంలో శనివారం గ్రామసభజరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూభూ కొలతలు పొలం విస్తీర్ణముల తేడా తదితర సమస్యలపై అర్జీలు అందజేయమన్నారు. పలు సమస్యలపై గ్రామసభలో రైతుల నుండి181 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలోడిప్యూటీ తాసిల్దార్,మండల సర్వే, విలేజ్ సర్వే,గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి రైతుకు ప్రజలు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో 2 పోర్టబుల్ అల్ట్రాసౌండ్ మిషన్ ల ప్రారంభం

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.సి.ప్రభాకర రెడ్డి



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో**....కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అమెరికా లోని చికాగో లో నివసించే 1962,1963 బ్యాచ్ కు చెందిన కర్నూలు మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థులు కృష్ణా రెడ్డి మరియు అరుణ దంపతులు తమ మాతృమూర్తి పెన్నబడి గంగులమ్మ జ్ఞాపకార్థం 30 లక్షల విలువైన వివిధ ఎక్విప్మెంట్స్ ను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కర్నూలుకు విరాళంగా ఇచ్చారు.. అందులో భాగంగా ఈరోజు గైనిక్ మరియు ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాలకు విలువైన వైద్య పరికరాలు పోర్టబుల్ రెండు అల్ట్రాసౌండ్ మిషన్ లను ఈ రోజు గైనిక్, మరియు ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాలను ప్రారంభించినట్లు తెలిపారు.

ఆసుపత్రి గైనిక్ విభాగంలో గర్భవతులకు కాన్పు సమయంలో పేషంట్ దగ్గరికి వెళ్లి స్కానింగ్ చేయడానికి వీలు ఉంటుందని తెలిపారు. గుండె రేటు మార్పులు వచ్చినపుడు కారణాలు తెలుసుకోడానికి ఉపయోగిస్తారు..

రెండో అల్ట్రా సౌండ్ మిషన్ క్యాజువాలిటీ విభాగానికి వచ్చే ఎమర్జెన్సీ కేసులకు పేషెంట్ల దగ్గరికి వెళ్లి స్కానింగ్ చేయడానికి వీలు ఉంటుందని తెలిపారు.

ఆర్ ఐ సి యు వెంటిలేటర్ మీద ఉండే కేసులకు కూడా పోర్టబుల్ అల్ట్రాసౌండ్ ద్వారా స్కానింగ్ చేసే వీలు ఉంటుందని తెలిపారు.

త్వరలో ఇన్ఫెర్టిలిటీ విభాగం అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు

ఇన్ఫెర్టిలిటి క్లినిక్ లో భాగంగా ఓవులేషన్ ఇండక్షన్ చేయడానికి లాప్రోస్కోపీ మరియు ఇన్వెస్టిగేషన్స్ చేయడానికి అల్ట్రా సౌండ్ ఉపయోగపడుతుంది అని తెలిపారు. లెవల్1 ఇన్ఫెర్టిలిటి క్లినిక్ ప్రారంభం కు ఇది ఉపయోగపడుతుంది.. ఇది సక్సెస్ అయితే కృత్రిమ గర్భధారణ విభాగం 20 లక్షలతో ప్రారంభం కు కృషి చేసేందుకు దాతలు ముందుకు వస్తామన్నారు.

పేషంట్స్ అటెండర్ బిల్డింగ్ కోసం మూడు కోట్ల రూపాయలు ఇవ్వడానికి ఇద్దరు పూర్వపు వైద్యులు ముందుకు వచ్చినట్లు తెలిపారు.

సెంట్రల్ ఫార్మసీ కొరకు కోటి రూపాయలు విలువగల బిల్డింగ్ కొరకు ప్రపోజల్స్ గౌరవ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు జిల్లా కలెక్టర్ గారి అప్రోవల్ తీసుకొని త్వరలో అందుబాటులోకి తెస్తామని అన్నారు. గైనిక్ మరియు రేడియాలజీ, ఎమర్జెన్సీ విభాగపు వైద్యులు అత్యాధునిక వైద్య పరికరాలు అందజేసిన ఆసుపత్రి సూపరిండెంట్ సార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గైనిక్ విభాగపు %ఒశీఎ%, డా.శ్రీ లక్ష్మి, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ హె ఒ డి, డా.రామ్ శివ నాయక్, రేడియాలజీ విభాగపు హె ఒ డి, డా.రాధారాణి, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, డా.శివ బాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.ప్రభాకర రెడ్డి, తెలిపారు.

# సభ్యత్వం నమోదు చేసుకోండి... టిడిపి సైనికులుగా మారండి,

## సభ్యత్వం నమోదును ప్రారంభించిన పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్,



**ఆత్మకూరు అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్** సాంకేతికతనుఅందిపుచ్చుకొని రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా చేరి పార్టీ బలోపేతానికి సైనికుల పనిచేయాలని టిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ సీనియర్ నాయకులు గోవిందు రెడ్డిలు అన్నారు, శనివారం పట్టణంలోని 40, బూత్. పరిధిలో శ్రీశైలంనియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాలమేరకుటిడిపిసభ్యత్వం నమోదు కార్యక్రమానికి వార్డు ఇన్చార్జి సుబ్బరాజు ఆధ్వర్యంలో చేపట్టగా టిడిపి పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ నాయకులు గోవింద్ రెడ్డి లు ప్రారంభించారు,ఈసందర్భంగా వారుమాట్లాడుతూతెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవడంద్వారాకుటుంబానికి భరోసాగా నిలిచి అన్ని వేళల్లోఅండగాపార్టీనిలుస్తుందనిఅన్నారు,సభ్యత్వంతీసుకున్న వారికి ప్రభుత్వంపథకాలతో పాటు పార్టీ నుంచి ప్రత్యేకంగా భరోసా దొరుకుతుందన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి లు ప్రభుత్వ పథకాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలనుచేపడుతున్నారని మనమంతా టిడిపి సభ్యులుగా చేరి పార్టీలో బలపేతం కోసం వారినాయకత్వంలో సైనికుల పని చేయాలని అన్నారు, తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న వారికి వారికి కుటుంబాలకు ప్రత్యేక భరోసా కల్పించేందుకు ఈ సభ్యత్వానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు, ప్రతి ఒక్కరు పార్టీలో సభ్యులుగా చేరాలని కోరారు, ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణకార్యదర్శి అబ్దుల్లాపురం భాష, బూత్ కన్వీనర్ పూర్ణచంద్రుడు, నాయకులు విజయ్ మోహన్, అశోక్,శ్రీనివాసులు, రామకృష్ణ, జంగాలి పెద్దన్న, ముర్తుజ,మాలిక్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,,

# భక్త జన సందోహంతో గోవింద నామ స్మరణంతో మార్మోగిన శ్రీ మద్దిలేటయ్య క్షేత్రం.





**బేతంచెర్ల అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్**

బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో కొలువైఉన్న లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం ప్రముఖ వైష్ణవ క్షేత్రం శ్రీ మద్ధిలేటీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం సుదూర ప్రాంతాలనుండి కదలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలలో సందడి వాతావరణం నెలకొంది. వేకువ జామునుండే అభిషేఖాలు, గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు, తలనీలాల సమర్పణ వంటి మొక్కుబడులు శ్రీ మద్ధిలేటీ స్వామి మహాలక్ష్మమ్మ వారికి భక్తులు సమర్పించుకున్నారు. ఈ మొక్కుబడుల ద్వారాశ్రీ స్వామి వారి సేవా, దర్శనం టికెట్లు, రూముల బాడుగలు, లడ్డు ప్రసాధాలు, మొదలగు రూపాల ద్వారా ఈ శనివారం 3 లక్షల 35 వేల 885 రూపాయలు ఆదాయం సమకూరిందని ఉప కమిషనర్ శ్రీ మద్ధిలేటి స్వామి దేవాలయ కార్యనిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌఖర్యాలు కలుగ కుండా ఆలయ సిబ్బంది తోడ్పారును అందించారు. ఆలయ అర్చకులు భక్తులకు స్వామి అమ్మ వారి కృపాకటాక్షములు కలగాలని ఆశీర్వదించారు.

# బెల్లం ఊట ధ్వంసం,...సీఐ కిషోర్ కుమార్



**ఆత్మకూరు అక్టోబర్26 పల్లె వెలుగు న్యూస్**

నాటు సారా తయారీ బ ట్టీలపై దాడులు నిర్వహించి తయారు సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటనుధ్వంసం చేసినట్లు ఎక్సైంజ్ శాఖ సిఐ కిషోర్ కుమార్ తెలిపారు, శనివారం మండల పరిధిలోని కొట్టాల చెరువు సమీపంలో అడవి ప్రాంతంలో జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్డెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం జరిగిందని సీఐ తెలిపారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కొట్టాల చెరువు గ్రామం అడవి ప్రాంతంలో రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించడంజరిగిందన్నారు, ఈ దాడుల్లో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న 1400, లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు, నాటు



సారాతయారుచేసినప్రోత్సహించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, గ్రామాల్లోసారాకుసంబంధించినసమాచారంఅందించినాటుసారానిర మ్మూలనలోభాగస్వములుకావాలనిసమాచారంఅందించినవారిపేర్లనుగో ప్యంగఉంచుతామని అన్నారు, ఈ దాడుల్లో ఎక్సైంజ్ఎస్సైజగదీష్,హెడ్.కానిస్టేబుల్ రామకృష్ణుడు, కానిస్టేబుల్.రామచంద్రుడు,బాదుల్లా,కృష్ణుడు,సత్యనారాయణ,రాజు, తిక్కయ్య,తదితరలుపాల్గొన్నారు,

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ధ్వంసం చేసిన దుండగులు

**మంత్రాలయం పల్లె వెలుగు న్యూస్** విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను గుర్తు తెలియని దుండగులు , ధ్వంసం చేసి అందులో ఉన్న ముడి సరుకును దొంగలించారు. శనివారం మంత్రాలయం స్టేషన్ పరిధిలో గల చెట్నిహల్లి పొలిమేరలో పొలాల్లో రైతులు కోసం వేసుకున్న 25 ఆస్పెర్లు గల ట్రాన్స్ఫార్మర్ ను శుక్రవారం రాత్రి విద్యుత్ లేని సమయంలో పగులగొట్టి కేవలం 5 వేల విలువ చేసే అందులోని రాగి, అల్యూమినియం తీగలను దొంగలించారు. శనివారం ఉదయం గమనించిన రైతులు వడ్ల వెంకటేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ట్రాన్స్ఫార్మర్ లేక నీటి సరఫరా కు విద్యుత్ సదుపాయం లేక వేసిన మెరప, బంతి పూలు పత్తి పంటలు ఎండిపోతున్నాయని బాధితులు రామాంజినేయులు, రామలింగప్ప, రామ్మూర్తి ఆవేధన వ్యక్తం చేశారు. 12 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్ఫార్మర్ ను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రైతులు కోరుతున్నారు.



# 9వ జాతీయ ఆయుర్వేద వార్షికోత్సవములు.




**పల్లె వెలుగు న్యూస్ – వెలుగోడు**

ఈ ఆయుర్వేద వార్షికోత్సవాల సందర్భంగా ఎస్ ఎన్ ఎస్ ఆర్ , జూనియర్ కళాశాల యందు ఆయుర్వేద వైద్య విధానాలపై డాక్టర్ వి నాగరాజు మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం వెంకటరమణ , తెలుగు లెక్చరర్ ఎస్ లింగన్న మరియు వైద్య సిబ్బంది ఎస్ ఇస్మాయిల్ వైద్య శిబిరం నందు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆయుర్వేద మరియు ఇతర వైద్య విధానాల గురించి తెలియజేయడం జరిగినది మరియు డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ అనేక దీర్ఘకాలిక రోగాలపై అవగాహన మరియు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వెలుగోడు, సామాజిక ఆరోగ్య కేంద్రం నందు మందులు అందుబాటులో కలవు అని తెలియజేయడమైనది.. ర్యాలీ నిర్వహించడం జరిగింది

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల( గర్ల్స్ హైస్కూల్ ) విద్యార్థినిలు ......

**ఆత్మకూరు అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా, ఆత్మకూరు పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు 9 తరగతి చదువు తున్న . శివ కీర్తి ఖోఖో యందు అండర్ -17 విభాగము నందు రాష్ట్ర సాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కి ఎన్నిక అయ్యారు,మరియు సలోమి యోగా యందు అండర్-17 విభాగము నందు ఎన్నిక అయినది, వీరిని పాఠశాల విద్యా కమిటీచైర్మన్ ఖాజావలి అభినందించారు. విద్యార్థుల అభివృద్ధికి ఆటలు ముఖ్యమని తెలియ జేశారు.విద్యార్థులను పాఠశాలప్రధానోపాధ్యాయురాలు షేహానాజ్ వున్నిసా అభినందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శంకర్ మరియు ఉపాధ్యాయ బృందము పాల్గొని విద్యార్థులను అభినందించారు.







# అత్యధిక టీడీపీ సభ్యత్వం చేసిన నాయకులకు నజరానా

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 26.పల్లె వెలుగు న్యూస్ :నంద్యాల పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేసిన టీడీపీ నాయకులకు నజరానా ఇవ్వనున్నట్లు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రకటించారు.శనివారం రాజరెడ్డి ఫంక్షన్ హాల్ లో నంద్యాల నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి టీడీపీ సభ్యత్వం నమోదు చేయించాలని కోరారు. రికార్డ్ స్థాయిలో టీడీపీ సభ్యత్వం లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ఉత్సాహంగా జరుగుతుందని బైరెడ్డి శబరి వివరించారు. బహుళ ప్రయోజనం కలిగే టీడీపీ సభ్యత్వం అందరితో చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, కౌన్సిలర్లు ఖండే శ్యాం సుందర్ లాల్, జైనాభి, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, శ్రీనివాసయాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు వర్ధంశెట్టి రాజారాం, వెంకటరంగయ్య, నరహరి విశ్వనాధ్ రెడ్డి, బొమ్మిరెడ్డి, సంజీవరెడ్డి, గణపం పుల్లారెడ్డి, అజయ్, తదితరులు పాల్గొని టీడీపీ సభ్యత్వం ప్రారంభించారు.





## శ్రీశైలంలో వాటర్ ఎయిర్ డ్రోమ్ పరిశీలించిన కలెక్టర్

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి

శ్రీశైలం . అక్టోబర్ 26 . పల్లె వెలుగు న్యూస్ :నవంబర్ మాసం రెండు లేదా మూడో వారంలో సీప్లేన్ ద్వారా ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందని అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం శ్రీశైలంలోని పాతాళ గంగ వద్ద వాటర్ ఎయిర్ డ్రోమ్ ల్యాండ్ అయ్యే బోటింగ్ పాయింట్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నవంబర్ మాసం రెండు లేదా మూడో వారంలో సీప్లేన్ ద్వారా ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందని అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను సూచించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోప్ వే పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని పర్యాటక రంగ అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ జెట్ ఏర్పాటుతో పాటు ల్యాదర్ కు



డెకరేషన్ చేయాలన్నారు. రోప్ వే భవనం, క్యాబిన్, నడకదారుల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి పెయింటింగ్ వేసి ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దాలన్నారు. ఆత్మకూరు ఆర్డీఓ ఎం. దాసు, డ్యామ్ ఎస్ఈ రామచంద్రరావు, ఆత్మకూరు, శ్రీశైలం డిఎఫ్ఓలు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, శ్రీశైల దేవస్థానం అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.





# తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ప్రారంభం

## లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని పొందిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 26. పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ టీడీపీ కేంద్ర కార్యాలయం లో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి మొదటి సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగిందని అందులో భాగంగానే నంద్యాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలియజేశారు . ఇందులో రూ.లక్ష రూపాయలు కట్టిన వారికి టీడీపీ నుండి శాశ్వత సభ్యత్వం అందిస్తుందని . ఈ నేపథ్యంలో నంద్యాల వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని కోరారు . కేవలం రూ.100తో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా రూ.5 లక్షలు అమలు కానుందని . గతంలో ప్రమాద బీమా రూ.2లక్షలు ఉండగా దాన్ని రూ.5లక్షలకు పెంచామన్నారు . సభ్యత్వం కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10,000 అందించబడుతుందని . వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం తెలుగుదేశం పార్టీ సాయం



అందిస్తుందని తెలియజేశారు .మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ లక్ష రూపాయల సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగిందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , మార్కెడ్ సభ్యులు తులసి రెడ్డి , డాక్టర్ రవి కృష్ణ , వాకా వరప్రసాద్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 26 . పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల పట్టణంలో శనివారం ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. నంద్యాల మండలం కానాల గ్రామంలో రైతులు తమ పొలాలకు ఆయకట్టు రోడ్డు వేయించాలని, రైతునగరం, నూనెపల్లె, కానాల గ్రామాల రైతులు నంద్యాల నుంచి జమ్మలమడుగు వరకు 167 కే జాతీయ రహదారి మంజూరులో గత వైసీపీ ప్రజాప్రతినిధులు, నేతలు వారి రియల్ ఎస్టేట్ భూముల వ్యాపారం వృద్ధి కోసం రైతుల పొలాల్లోకి జాతీయ రహదారి మళ్లించి అన్యాయం చేశారని, న్యాయం జరిగేలా చూడాలని రైతులు కోరడంతో మీ సమస్య ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని ఎంపీ బైరెడ్డి శబరి రైతులకు హామీ ఇచ్చారు. అలాగే నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ముందు రోడ్డును నమ్ముకొని సుమారు 27 కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని, ట్రాఫిక్ కు అంతరాయం అంటూ చిరు అంగళ్లు తొలగించారని ఎంపీ శబరికి భాధితులు మొరపెట్టుకోవడంతో జిల్లా ఎస్ పి కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి భాధితులకు న్యాయం చేయాలని ఎంపీ శబరి కోరగా సోమవారం బాధితులతో మాట్లాడి న్యాయం జరిగేలా చస్తానని జిల్లా ఎస్ పి హామీ ఇచ్చారు. పలు ఉపాధ్యాయ సంఘాల యూనియన్ నాయకులు కూడా వారి సమస్యలు వినతి పత్రాల రూపంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి విన్నవించారు. అలాగే పాణ్యం, బండి ఆత్మకూరు, ఆళ్లగడ్డ, సిరివెళ్ల, గోస్పాడు మండలాల ప్రజలు తమ సమస్యలు వినతి పత్రాల ద్వారా



ఎంపీ శబరి కి విన్నవించారు. మీ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని ఎంపీ శబరి భరోసా ఇచ్చారు.

## డిప్యూటీ తహసిల్దార్ పి.సత్యదీప్



జూపాడుబంగ్లా అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్ జూపాడుబంగ్లా డిప్యూటీ తాసిల్దారుగా పి. సత్యదీప్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. డోన్ నుంచి బదిలీపై జూపాడుబంగ్లకు డిప్యూటీ తాసిల్దారుగా పి సత్యదీప్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఉత్తర్వుల మేరకు వచ్చారు.

## పంటలసస్యరక్షణ పద్ధతులు పాటించండి

### సేంద్రియ ఎరువుల వాడితే దిగుబడి సాధ్యం




అనంతపురం ప్రతినిధి. అక్టోబర్ 26.పల్లె వెలుగు న్యూస్ పంటల సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే మరియు సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడితే రైతన్నలకు ఎక్కువ దిగుబడి వస్తుందని

వినూత్న అగ్రోటిక్ ఎల్ ఎల్ పి వినూత్నఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ప్రతినిధి బిల్లా రాజేష్ యాదవ్, ఏ ఎన్ పి ప్రవీణ్, ఏ ఎస్ ఎం చెన్నకేశవ ,ఎస్ ఓ ఉదయ్ కుమార్ రెడ్డి , ఎఫ్ ఏ కిరణ్ లు అన్నారు. శనివారం అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం కనగుంట పల్లిగ్రామంలో రైతన్నలకు వినూత్న ఆగ్రోటిక్ ఎల్ ఎల్ పి సంస్థ ఆధ్వర్యంలో

రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఎరువుల వాడటం వల్ల వచ్చే అధిక దిగుబడులు వస్తాయన్నారు.అధిక కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సాధించాలని సూచించారు. రైతులకు పంటల సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ పద్ధతులు ప్రస్తుత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు “వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి” వారి రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా “యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, “వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి.” సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తున్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై “రైతు అవగాహన సదస్సు “ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలు




నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 25 . పల్లె వెలుగు న్యూస్ శ్రీశైలం దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో విశ్వాంజనేయ భజన మండలి, హైదరాబాద్ వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద శనివారం సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో జయగణనాయక, ఓం నమ:శివాయ, మహేశ పాపవినాశా, శివ శివశంకరా, నమశ్శివాయ, ఓంకార రూపిణి మొదలైన భజనగీతాలను ఎం. లక్ష్మణ్, అమర్నాథ్, అశోక్, గోవిందరాజ్, నర్సింహాచారి, మోహన్, శేఖర్, కృష్ణ, శివకుమార్, ప్రమోద్ తదితరులు ఆలాపించనున్నారు.


కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.




## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాదపూర్వకంగా కలిసిన డి ఈ ఓ జనార్ధన్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 26 . పల్లె వెలుగు న్యూస్ నంద్యాల జిల్లా విద్యా శాఖ అధికారిగా శనివారం బాధ్యతలు చేపట్టిన జనార్ధన్ రెడ్డి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాదపూర్వకంగా కలిసిశారు. ఎంపీ శబరి, డి ఈ ఓ జనార్ధన్ రెడ్డి లు నంద్యాల జిల్లా విద్యాభివృద్ధిపై కొద్దిసేపు సమాలోచన చేసి జిల్లాలో అక్షరాస్యత శాతం పెరిగేలా చేద్దామన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులు వారి డిమాండ్లను వినతి రూపంలో ఎంపీ శబరి కి అందించారు.

## మహానంది క్షేత్రంలో ప్రత్యేక నామ సంకీర్తనలు




మహానంది అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్ మహానంది క్షేత్రంలో వేద పండితులుప్రత్యేక నామ సంకీర్తనలు ఆలపించారు.దక్షిణామ్నాయ శృంగేరి పీఠాధిపతులు జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామివారు సన్యాసాశ్రమం స్వీకరించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా వేద పండితులు రవిశంకర్ అవధాని ఆధ్వర్యంలో ప్రత్యేక నామ సంకీర్తనలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సరిహద్దుపై సయోధ్య సాధ్యమేనా?

చైనా మహా నాయకుడు మావో గురించి అనేక ఐతిహ్యాలు ఉన్నాయి. నాకు బాగా ఇష్టమైనది: అమెరికా పాత్రికేయుడు, సుప్రసిద్ధ 'రెడ్‌స్టార్ ఓవర్ చైనా' గ్రంథకర్త ఎడ్గార్ స్నో కాబోలు ఒకసారి మావోను 'మానవాళి చరిత్రపై ఫ్రెంచ్ విప్లవం ప్రభావం ఏమిటి?' అని ప్రశ్నించగా ఆయన కొంచెంసేపు ఆలోచనామగ్నుడై 'ఇప్పుడే చెప్పలేము' అని అన్నారట.

చైనా వేచి ఉంది. చాలా ఓర్పు గల దేశమది. ప్రపంచంలో రెండో పెద్ద ఆర్థిక వ్యవస్థ తమది అని గొప్పలు చెప్పుకోదు. ప్రపంచ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ప్రభవించేందుకు ఒక నిర్దిష్ట తేదీని చైనా నిర్దేశించుకోలేదు. ప్రపంచ అగ్రగామిగా ఆవిర్భవిస్తున్న దేశంలో అటువంటి గుణ విశేషాలు అరుదు. మరో పార్శ్వం నుంచీ చైనాను చూద్దాం. అది ప్రజాస్వామిక వ్యవస్థ కాదు. ప్రజాస్వామిక దేశాలలో అందరికీ లభించే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు చైనా ప్రజలకు లేవు. చైనాకు భిన్నంగా భారత్ చాలవరకు ఒక ప్రజాస్వామిక దేశం. నిత్యం ఒక క్రమబద్ధమైన అరాచకంతో కోలాహలంగా ఉంటుంది. జగడాలకు జనులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. భారత్‌లో చిన్న చిన్న సాఫల్యాలకే పెద్ద ఎత్తు విజయోత్సవాలు జరుపుకోవడం పరిపాటి. ఉదాహరణకు ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో మన దేశానికి లభించిన పతకాలు ఎన్నో చూడండి: అమెరికా 40 స్వర్ణ, 44 రజత, 42 కాంస్య పతకాలను గెలుచుకున్నది. చైనాకు 39 స్వర్ణ, 27 రజత, 24 కాంస్య పతకాలు లభించాయి మరి మనకో? ఒలింపిక్ పతకాలను గెలుచుకోవడంలో 71వ స్థానంలో ఉన్న భారత్‌కు స్వర్ణ పతకాలు పూజ్యం, 1 రజత, 5 కాంస్య పతకాలు లభించాయి. అమెరికా, చైనాలో కంటే మన దేశంలోనే వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి!

హిమాలయ పొలిమేరలో వాస్తవాధీన రేఖ (ఎల్‌ఎసి) వెంబడి గస్తీ ఏర్పాట్ల విషయమై కొద్ది రోజుల క్రితం కుదిరిన ఒప్పందాన్ని భారత్, చైనాలు ప్రకటించిన వైనాలను గమనిస్తే రెండు దేశాల మనోవైఖరులలో వ్యత్యాసం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. మే 2020లో సంభవించిన ఘర్షణల అనంతరం ఉభయ దేశాల మధ్య చోటుచేసుకున్న తొలి సానుకూల పరిణామం ఆ ఒప్పందమే. భారత్ తరపున మన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విలేఖర్ల సమావేశంలో మాట్లాడారుబీ విదేశాంగమంత్రి ఒక ఇంటర్వ్యూ ఇచ్చారుబీ సైనిక దళాల ప్రధానాధికారి ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆ ఒప్పందం గురించి ప్రస్తావించారు. 'మే 2020కు ముందు నాటి పరిస్థితులకు మళ్లామని' విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. అయితే సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ మనోజ్ పాండే ఇలా చెప్పారు: 'ఏప్రిల్ 2020 నాటి యథా పూర్వస్థితి తిరిగి నెలకొనాలని మనం కోరుకుంటున్నాం. ఆ పరిస్థితులు నెలకొన్న తరువాత ఉద్రిక్తతల సడలింపు, బలగాల ఉపసంహరణ, వాస్తవాధీన రేఖ వెంబడి మామూలు పరిస్థితుల నిర్వహణ మొదలైన అంశాలపై శ్రద్ధ చూపుతాం'. చైనా తరపున ఆ దేశ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ ఒప్పంద యథార్థాలను తెలుపుతూ ఒక ప్రకటన చేశారు. 'సరిహద్దులకు సంబంధించిన వ్యవహారాలపై దౌత్య, సైనిక వర్గాల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకుంటున్నాయి. సరిహద్దు సంబంధిత వివాదంపై రెండు దేశాలు ఇప్పుడు ఒక పరిష్కారానికి వచ్చాయి. దాని పట్ల చైనా సానుకూల వైఖరితో ఉన్నది. తదుపరి దశలో చైనా ఆ పరిష్కారాన్ని అమలుపరిచేందుకు భారత్‌తో కలిసి చైనా పని చేస్తుంది'. అయితే ఎలా పని చేస్తుందనే విషయమై వివరాలు వెల్లడించేందుకు ఆయన నిరాకరించాడు.




సరే, గత ఆదివారం (20, అక్టోబర్) దాకా ఉన్న పరిస్థితిని గుర్తు చేసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. మార్చి%-%ఏప్రిల్ 2020లో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ దళాల వాస్తవాధీన రేఖను దాటి భారత భూభాగాల్లోకి చొరబడ్డాయి. ఈ దురాక్రమణ మే 5, 2020న భారత్ దృష్టికి వచ్చింది చొరబాటుదారులను వెనక్కి తిప్పికొట్టే క్రమంలో 20 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారు. చైనా పక్షాన కచ్చితంగా తెలియని సంఖ్యలో సైనికులు చనిపోయినట్టు తెలుస్తుంది. జూన్ 19, 2020న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. తన ముగింపు సమావేశంలో ఆయన ఈ అప్రతిష్ఠాకర వ్యాఖ్యలు చేశారు: 'బయటి వ్యక్తులు ఎవరూ భారత భూభాగంలోకి చొరబడలేదు. బయటివారు ఎవరూ భారత్ లోపల లేరు'. అయితే మన సైనిక దళాలు మే 2020కు పూర్వం నిత్యం గస్తీ తిరిగిన దాదాపు 1000 చదరపు కిలోమీటర్ల ప్రాంతంపై భారత్‌కు ఇంకెంత మాత్రం ఎలాంటి నియంత్రణ లేదని పలువురు సైనికాధికారులు, రక్షణ వ్యవహారాల నిపుణులు ఘంటాపథంగా చెప్పుతున్నారు.

కఠోరమైన విషయమేమిటంటే గల్వాన్ లోయ అంతా తమదేనని చైనా వాదిస్తోంది. వాస్తవాధీనరేఖ విషయమై భారత్‌లో స్పష్టత లోపించిందని విమర్శిస్తోంది. హాట్ స్ప్రింగ్స్ ప్రాంతానికి సంబంధించి ఒక్క అంగుళం కూడా భారత్‌కు చెందదని చైనా నిక్కచ్చిగా అంటోంది. డెమ్‌చోక్, డెప్సాంగ్ ప్రాంతాలపై చర్చలు జరపాలని భారత్ డిమాండ్ చేస్తుండగా చైనా నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తోంది. భారత్‌తో 3,448 కిలోమీటర్ల పొడవునా ఉన్న సరిహద్దులోని అక్సాయిచిన్ ప్రాంతంలో సైనిక స్థావరాలను చైనా భారీ ఎత్తున ఏర్పాటు చేస్తోంది. వాస్తవాధీన రేఖ దాకా 5జి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తోంది. పాంగోంగ్ సో నదిపై ఒక వంతెనను నిర్మించింది. పెద్ద ఎత్తున సైనిక సామగ్రి, సైనిక దళాలను పెద్ద ఎత్తున వాస్తవాధీన రేఖ వెంబడి మోహరించింది.

మన అధికారిక వైఖరి ఏమిటో చూద్దాం. ఇంతకు ముందున్న పరిస్థితి అంటే మే 2020కు పూర్వ స్థితిని పునరుద్ధరించినట్టు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించింది సైనిక దళాల ఉపసంహరణ, ఉద్రిక్తతల సడలింపు మొదలైన పదాలు ప్రభుత్వ ప్రకటనలలో ఉంటున్నాయి. ఏమైనా మన ప్రభుత్వం గొప్ప ఓర్పు, గట్టి పట్టుదల చూపిందని చెప్పవచ్చు. అయినా గస్తీ సంబంధిత ఒప్పందం నిజంగా ఉంటే అందులో 'ఇంతకు ముందున్న పరిస్థితి' అనే మాటకు బదులు 'కీలకమైన పురోగతి' అనే మాటను వాడాలని చైనా పట్టుబట్టి ఉండేది కాదూ? చైనా ఎప్పుడు ఏ విధంగా ప్రవర్తిస్తుందనేది ఒక సందిగ్ధ విషయం. అయినప్పటికీ మన ప్రభుత్వం దృఢ వైఖరితో నిలబడడం వల్ల అంతిమంగా మనకు మేలు జరిగేందుకు ఎంతైనా ఆస్కారమున్నది.

మొత్తం మీద హిమాలయ సరిహద్దుల్లో గస్తీ ఏర్పాట్ల విషయమై భారత్, చైనాలు ఒక అంగీకారానికి వచ్చినట్టు కనిపిస్తోంది. అంతకుమించి ఏమీ లేదు అని అనుకోవచ్చు. చైనా వైపు, మన వైపు గస్తీ దళాల మధ్య సమన్వయముంటుంది. నెలకు రెండుసార్లు సమావేశమవుతాయి. గస్తీ బృందాలు ఒక్కో దానిలో ఉండే సైనికుల సంఖ్య 15కు మించదు. ఈ గస్తీ ఏర్పాట్లు డెమ్‌చోక్, డెప్సాంగ్ ప్రాంతాలకు సైతం వర్తిస్తాయా అన్నది స్పష్టంగా తెలియదు. తూర్పు లద్దాఖ్‌లోని డెమ్‌చోక్ విషయంలో 2017లో ఉభయ దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. అయితే ఆ తరువాత చైనా సైనిక దళాలు ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకున్నాయి. అక్కడ తమ సైనిక స్థావరాలను పటిష్ఠం చేసుకున్నాయి. డెప్సాంగ్ మైదాన ప్రాంతాలలో వై జంక్షన్‌కు ఆవల ప్రదేశాలలోకి భారత సైనికులు ప్రవేశించేందుకు చైనా అనేక అవరోధాలు కల్పిస్తోంది. ఏ నాటి నుంచో ఉన్న 10, 11, 11ఎ, 12, 13 గస్తీ కేంద్రాల పరిధిలోని ప్రదేశాలలోకి కూడా అనుమతించడం లేదు. గల్వాన్ లాంటివి ఇరు దేశాల మధ్య ఘర్షణలకు కారణమవుతున్నాయి. అలాగే పాంగోంగ్ సో నది ఉత్తర, దక్షిణ తీర ప్రాంతాలు, హాట్‌స్ప్రింగ్స్ మొదలైన వాటిపై కూడా చైనా నియంత్రణ కొనసాగుతోంది. ఉభయ దేశాల మధ్య తీవ్రస్థాయిలో ఉన్న ఈ వివాదాస్పద అంశాలకు నిజంగా పరిష్కారం లభించిందా? భవిష్యత్తులో లభించగలదా? లభించిందని లేదా లభించగలదని విశ్వసించడం చాలా కష్టం. చెప్పవచ్చినదేమిటంటే భారత్, చైనాల మధ్య సంబంధాలలో పరస్పర అపనమ్మకం ఇప్పటికీ ఒక అంతర్వాహినిగా ఉన్నది.

గత నాలుగు సంవత్సరాలుగా పార్లమెంటులో ఒక్కసారి అంటే ఒక్కసారి కూడా భారత్%-%చైనా ఘర్షణలపై చర్చించేందుకు అనుమతించకపోవడం మన ప్రజాస్వామ్యానికి ఒక కళంకం. సరిహద్దుల్లో గస్తీపై ఒప్పందం విషయంలో అత్యంత జాగరూకతతో ఉండాలని రక్షణ వ్యవహారాల నిపుణులు ముక్తకంఠంతో చెప్పుతున్నారుబీ కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన, ఉపయుక్తమైన ప్రశ్నలు లేవనెత్తిందిబీ ఇతర విపక్షాలు మౌనంగా ఉండిపోయాయి. భారత్, చైనాలు సరిహద్దు వివాదాన్ని సంప్రదింపుల ద్వారా సమగ్రంగా పరిష్కరించుకునేందుకు అక్టోబర్ ఏకాభిప్రాయం (అక్టోబర్ కన్సెన్సస్) పురిగొల్పుతుందా? ఇప్పుడే ఇదమిత్థంగా చెప్పలేము.

గత నాలుగు సంవత్సరాలుగా పార్లమెంటులో ఒక్కసారి కూడా భారత్%-%చైనా ఘర్షణలపై చర్చించేందుకు అనుమతించకపోవడం మన ప్రజాస్వామ్యానికి ఒక కళంకం. సరిహద్దుల్లో గస్తీపై ఒప్పందం విషయంలో అత్యంత జాగరూకతతో ఉండాలని రక్షణ వ్యవహారాల నిపుణులు ముక్తకంఠంతో చెప్పుతున్నారు. భారత్ చైనాలు సరిహద్దు వివాదాన్ని సంప్రదింపుల ద్వారా సమగ్రంగా పరిష్కరించుకునేందుకు ఆ ఒప్పందం దారితీస్తుందా? ఇప్పుడే ఇదమిత్థంగా చెప్పలేము.

## ఫైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

### రూరల్ సీఐ కంబగిరి రాముడు

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 26 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలో ఇటీవల కాలంలో సైబర్ నేరగాల ఉచ్చులో పడి చాలామంది మోసపోతున్నారని రూరల్ సీఐ కమింగ్ తెలిపారు అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగాఉండాలన్నారు గుర్తు తెలియని లింకులు క్లిక్ చేయరాదని ఓటీపీలు ఎవరికి పంపకూడదన్నారు సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సిఐ కంబగిరి రాముడు తెలిపారు .

## రేపు యాగంటిలో వేలం పాటలు...

బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 28 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో బి చంద్రుడు శనివారం తెలిపారు. దేవస్థానంలో కొబ్బరికాయలు అమ్ముకునే హక్కుతోపాటు తలనీలాలు , కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనే హక్కు కొరకు సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలాలను దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. ఆసక్తి గలవారు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చునని ఇతర వివరాల కొరకు ఆలయ కార్యాలయం నందు సంప్రదించాలని ఈవో తెలియజేశారు.

## శాశ్వత సభ్యత్వం తీసుకున్న మన్నే సుబ్బారెడ్డి



**పల్లె వెలుగు న్యూస్ అక్టోబర్ :26** డోన్ పట్టణ ఎమ్ ఎస్ ఆర్ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా రుసుము రూ.100000 లక్ష రూపాయలుతో శాశ్వత సభ్యత్వం చేశారు.

ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ...

తెలుగుదేశంపార్టీ సభ్యత్వాన్ని తీసుకున్న వారికి 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం అందిస్తుందని. గతంలో ఈ బీమా సౌకర్యం 2 లక్షలు మాత్రమే ఉండేదని అన్నారు. కార్యకర్తల కుటుంబంలోని విద్యార్థులకు చదువుకు ఆర్థిక సాయం తెలుగుదేశం అందిస్తుందని అన్నారు. కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు ఉపాధి పొంది వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా పార్టీ ఎంపర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ పట్టణ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాముడు తదితరులు సభ్యత్వ నమోదు చేసుకున్నారు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస ఆహ్వాన పత్రికను అందజేసి మంత్రి దంపతులను ఆహ్వానించిన యాగంటి ఈవో ...



రాష్ట్ర రోడ్లు మరియు భవనాల పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఆయన సతీమణి బిసి ఇంద్రారెడ్డిని యాగంటి కార్య నిర్వహణ అధికారి బి చంద్రుడు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు రాబోవు కార్తీక మాసం సందర్భంగా ఆహ్వాన పత్రికను రాష్ట్ర మంత్రివర్యులు శ్రీయుత బీసీ జనార్దన్ రెడ్డి దంపతులచే ఆవిష్కరించడం జరిగినది. అనంతరం శ్రీ ఉమామహేశ్వర స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యాగంటి పల్లె వైస్ ప్రెసిడెంట్ బండి మౌళేశ్వర రెడ్డి మహేష్ శర్మ, సత్యమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం కల్పించరా...?

**మంచిర్యాల, ఆక్టోబరు 26 పల్లె వెలుగు న్యూస్** శిక్షణ పూర్తి చేసుకున్న అర్హత గల ఆర్ట్, క్రాఫ్ట్ అభ్యర్థులు ప్రభుత్వ పాఠశాలల్లో నియామకాల కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో రిక్రూట్‌మెంట్ జరగగా అప్పటి నుంచి దాదాపు 35 సంవత్సరాలుగా నియామకాలు జరగలేదు. డీఎస్సీ నియామకాల్లో పోస్టులు కేటాయించకపోవడంతో ఆ ఉద్యోగాలపై ఆశలు పెట్టుకున్న అభ్యర్థులు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు.

మూడు దశాబ్దాలకు పూర్వం ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో డ్రాయింగ్, లలితకళలు, మ్యూజిక్, టైల రింగ్, కుట్లు, అల్లికలు, మెకానిజం, ఎలక్ట్రీషియన్, తదితర నైపుణ్యతలను విద్యార్థులకు నేర్పేందుకు అర్హతగల టీచర్లను డీఎస్సీల ద్వారా నియమించేవారు. ఆయా కోర్సుల్లో చేరడం ద్వారా ఉన్నత చదువులు అభ్యసించ లేని పేద విద్యార్థులు వృత్తిరీత్యా తమ కాళ్లపై తాము నిలబడే అవకాశం ఉండేది. ప్రస్తుతం ఆ పోస్టుల ప్రస్తా వనే లేకుండా పోయింది. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాల్లో ప్రస్తుతం 1,733 పోస్టులు ఖాళీగా ఉండగా వారంతా డీఎస్సీపైనే ఆశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమకు అవకాశం కల్పించాలని అభ్యర్థిస్తున్నారు.

**యేటా శిక్షణ తరగతులు**

కనీస అర్హతలు ఉండి, పై విభాగాల్లో ట్రైనింగ్ చేయదలచిన అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వాలు క్రమం తప్పకుండా యేటా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా రెండు సంవత్సరాల పాటు లోయర్, హయ్యర్ పరీక్షలు నిర్వహించి ప్రతి వేసవిలో 45 రోజుల పాటు టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్స్ (టీటీసీ) నిర్వహిస్తున్నాయి. అనంతరం యోగ్యతా పరీక్షలు నిర్వ హించి అర్హులకు సర్టిఫికెట్లు కూడా అందజేస్తున్నాయి. సర్టిఫికెట్ ఉన్న వారు మాత్రమే డీఎస్సీలో ఉద్యోగాలకు అర్హులవుతారు. టీటీసీ శిక్షణ పొందిన అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది ఉన్నారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన ఐదు సెంటర్లు హైద్రాబాద్‌లోని గాంధీ భవన్ సమీపంలోని ఉర్దూ స్కూల్‌తోపాటు నిజామాబాద్, కరీం నగర్, వరంగల్, నల్గొండల్లో ఎస్సెస్సీ బోర్డు ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతి సెంటర్ నుంచి యేటా 1500 నుంచి 2000 వరకు పట్టభద్రులు బయ టకు వస్తుండగా, మంచిర్యాలతో సహా ప్రతి జిల్లాలో కనీసం 6 వేల మంది వరకు శిక్షణ పొందిన అభ్యర్థులు ఉన్నారు. క్రమం తప్పకుండా శిక్షణ తరగతులు నిర్వహి స్తున్న ప్రభుత్వాలు ఆయా రంగాల్లో ప్రావీణ్యం సంపా దించిన వారికి ఉద్యోగావకాశాలు కల్పించడం లేదు. డీఎస్సీల్లో పోస్టులు కేటాయించకపోవడంతో వారంతా నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారు.



**ఆందోళనబాటలో అభ్యర్థులు**

తమ సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోకపోవ డంతో ఆందోళన బాట పట్టే యోచనలో ఉన్నారు. కలె క్టరేట్లలో నిర్వహించే గ్రీవెన్స్ సెల్‌లో వినతులు సమర్పి చండంతోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులను కలిసి డీఎస్సీలో అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేసేందుకు వారంతా సన్నద్ధమవుతున్నారు. పోస్టులు కేటాయించాలని పలు మార్లు ధర్నాలు నిర్వహించారు.

**నియామకాలు చేపట్టాలి....**

**రాజన్‌చంద్ర, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ నిరుద్యోగ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు**

డీఎస్సీల్లో ఖాళీగా ఉన్న ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రైవేట్ పాఠశాలల్లోనూ పై విభాగాల్లో ఉద్యోగులను నియమించేలా చర్యలు చేప ట్టాలి. ప్రభుత్వపరంగా శిక్షణ పొందిన లక్షలాది మందికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధిలేక దుర్భర జీవితం గడపాల్సి వస్తోంది. యేటా ప్రభుత్వమే శిక్షణ తరగ తులు నిర్వహిస్తూ డీఎస్సీల్లో పోస్టులు కేటాయించక పోవడం సమంజసం కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం డీఎస్సీలో పోస్టులు కేటాయించడంతోపాటు నిర్ణీత వయస్సులో సడలింపు కల్పించాలి.


## టీడీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

**మదనపల్లె టౌన, అక్టోబరు 26 పల్లె వెలుగు న్యూస్** మదనపల్లె ని యోజకవర్గంలో టీడీపీ బలోపే తానికి ప్రతి ఒక్కరు కలిసిక ట్టుగా పనిచేయాలని ఎమ్మెల్యే షాజహానబాషా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే నివా సం వద్ద నియోజకవర్గ స్థాయిలో టీడీపీ సభ్య త్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ క్రమశిక్షణ గల పార్టీ అని సభ్యత్వాల నమోదులో ఉమ్మడి చిత్తూరు జిల్లా కుప్పం తరువాత మదనపల్లె రెండో స్థానంలో నిలిచేలా కృషిచేయాలన్నారు. అనం తరం 9 మంది లైఫ్‌టైమ్ సభ్య త్వ నమోదు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు శివరామ్ ప్రతాప్, టీడీపీ నాయకులు ఆర్‌జే వెంకటేశ, ఎస్‌ఏ మస్తాన, ఆర్‌కే రామకృష్ణాచారి, నాదెళ్ల శివన్న, షంషీర్, మోడెం సిద్దప్ప, నీలకంఠ, కేహెచ ప్రశాంత, జేవీ రమణ, ఎం. నాగయ్య, బాబా ఫకృద్దీన, బెల్లె రెడ్డిప్రసాద్, విజయగౌడ్, రాజన్న పాల్గొన్నారు.

**ములకలచెరువులో:** తంబళ్లపల్లె నియో జకవర్గ టీడీపీ నేత దాసరిపల్లె జయచం ద్రారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రచా ర సమన్వయకర్త సీడు మల్లికార్జుననా యుడు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతి నిధి గుత్తికొండ త్యాగరాజు టీడీపీ సభ్య త్వ నమోదును ప్రాంభించారు. ములకల చెరువు టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, రాజంపేట మహిళా కార్యదర్శి గంగాదేవి, కురబలకోట మండల పార్టీ అధ్యక్షుడు వైజీ సురేంద్రయాదవ్, నాయ కులు కట్టా సురేంద్రనాయుడు, రవిచంద్ర, పాల రాము, ప్రసాద్‌రెడ్డి, మస్తానరెడ్డి, ఫాస్టర్ శ్రీనివాసులు, కిట్టన్న, రమణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎర్ర రెడ్డి, పవనకుమార్ పాల్గొన్నారు.

**వాల్మీకిపురంలో:** టీడీపీ అధిష్టానం ఆదేశాల మేరకు శనివారం వాల్మీకిపురం పట్టణంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబునాయుడు, కూటమి నేతలు రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ జడ్పీటీసీ వల్లిగట్ల వెంకటరమణ, మాజీ సర్పంచ రాజేంద్రాచారి, నాయకులు బొక్కసం ఆనంద్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

**పెద్దమండ్యంలో:** టీడీపీతోనే ప్రజా సంక్షేమని పెద్దమండ్యం మండల టీడీపీ మాజీ అధ్య క్షుడు సిద్దవరం ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలో శనివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండలం లోని బండమీదపల్లి గ్రామ పంచాయతీ తురకపల్లి లో టీడీపీ నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు. పార్టీ నేతలు రామాంజులు నాయుడు, ఇస్మాయిల్(చింటు), రామాం జులు, సాంబ, మోహన తదితరులు పాల్గొన్నారు.



**కురబలకోటలో:** రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వాలు తంబళ్ళపల్లె నియోజకవర్గంలో చేయ డమే తమ లక్ష్యమని రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని అంగళ్ళులోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పండుగలా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ బొగ్గు భాస్కర్, సురేంద్ర, రామచంద్ర, జీవరత్నం, రెడ్డిశేఖర్, రాజు. ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.